ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే వివాదాలను పరిష్కరించుకోవచ్చని, శాంతి ప్రయత్నాలకు భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే, భద్రత, ప్రజా విశ్వాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు.

3. కీలక ఖనిజాలు ఇంధన భద్రత, పారిశ్రామిక పోటీతత్వం - జాతీయ భద్రతకు అత్యంత కీలకమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

4. జూనియర్ ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత జూనియర్ పురుషుల జట్టు 3-1 తేడాతో మలేషియాను ఓడించి ఫైనల్ లోకి ప్రవేశించింది.

**REV. EVE PM BILATERALS-BRICS**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ, ఆర్థిక, రక్షణ, ఇంధన, అంతరిక్షం, నైపుణ్యాల మార్పిడి, సాంస్కృతిక రంగాలలో ఇరుదేశాల మధ్య పురోగతిని సమీక్షించారు. పశ్చిమాసియా, నల్లసముద్ర ప్రాంతాలలో నెలకొన్న ఘర్షణలతో సహా పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నేతలు అభిప్రాయాలను పంచుకున్నారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే వివాదాలను పరిష్కరించుకోవచ్చని, శాంతి ప్రయత్నాలకు భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా

ఉంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో తొలిసారిగా నిర్వహించిన రష్యా అంతర్జాతీయ పారిశ్రామిక ప్రదర్శన "ఇన్నో ప్రామ్ ఇండియా"ను ఇరువురు నేతలు సందర్శించి, అందులో పాల్గొన్న ప్రతినిధులతో మాట్లాడారు. 24వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు కోసం రష్యాలో పర్యటించాల్సిందిగా పుతిన్ ఆహ్వానించగా, ప్రధాని మోదీ ఆ ఆహ్వానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా పుతిన్‌కు తమిళ ప్రాచీన కావ్యమైన 'తిరుక్కురళ్' రష్యన్ అనువాద ప్రతిని కానుకగా అందించారు. అలాగే పశ్చిమాసియా పరిణామాల నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ రాత్రి ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

NSD

**BRICS**

న్యూఢిల్లీలోని భారత్ మంటపంలో BRICS బిజినెస్ ఫోరం నాయకుల సదస్సు జరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామాఫోసాతో సహా బ్రిక్స్ సభ్యదేశాల నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ... భారతదేశ అధ్యక్షతన బ్రిక్స్ కూటమి స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. సభ్యదేశాల మధ్య మరింత సమతుల్య వాణిజ్యాన్ని సాధించడం, కూటమి వ్యాప్తంగా సేవల రంగంలో వాణిజ్య విస్తరణ అవకాశాలను అన్వేషించడమే దీని ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

అంతకుముందు, బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌ను ఉద్దేశించి విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మాట్లాడుతూ... విభిన్నమైన, పరస్పర ఆర్థిక వ్యవస్థలను బ్రిక్స్ ఒకే వేదికపైకి తెస్తుందని తెలిపారు. ఇది సభ్యదేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి, నూతన అవకాశాలను విస్తరించడానికి చక్కటి వేదికను అందిస్తుందని పేర్కొన్నారు.

రష్యా ఆర్థిక మంత్రి మక్సిమ్ రెషెత్నికోవ్ మాట్లాడుతూ... ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల వాటా నాలుగో వంతు ఉందని, సుస్థిరమైన భవిష్యత్తుకు ఇది దోహదపడుతుందని అన్నారు. సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి, హరిత, డిజిటల్ రంగ పరివర్తనను

వేగవంతం చేయడానికి, మార్కెట్లలోని విస్తృత అవకాశాలను వినియోగించుకోవడానికి సభ్యదేశాలు కట్టుబడి ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

NSD

**EU INDIA FTA**

భారత్, ఐరోపా సమాఖ్యల మధ్య - ప్రతిపాదనలో ఉన్న చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసి అమలు చేసేందుకు ఐరోపా కమిషన్ ఐరోపా మండలికి తన ప్రతిపాదనను సమర్పించింది. ఐరోపా మండలి ఆమోదిస్తే, భారత్, ఐరోపా సమాఖ్యల చరిత్రలోనే ఇది అతిపెద్ద వాణిజ్య ఒప్పందంగా నిలుస్తుంది. ఈ ఒప్పందం ద్వారా భారత్‌కు ఎగుమతి అయ్యే 96 శాతం ఐరోపా వస్తువులపై సుంకాల తగ్గింపు లేదా మినహాయింపు లభించడం వల్ల ఏడాదికి దాదాపు 4 బిలియన్ యూరోల పన్ను ఆదా అవుతుంది. ప్రస్తుతం ఇరు వర్గాల మధ్య ఏటా 180 బిలియన్ యూరోల కంటే ఎక్కువ విలువైన వాణిజ్యం జరుగుతోంది. ఐరోపా మండలి ఆమోదం తెలిపిన అనంతరం, ఈ ఒప్పందం పూర్తిస్థాయిలో అమలులోకి రావడానికి ఐరోపా పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంటుంది.

NSD

**MUMBAI SITHARAMAN**

సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే, భద్రత, ప్రజా విశ్వాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్ 2026లో ఆమె మాట్లాడుతూ... భారత్‌లోని యువత - అవకాశాల కోసం ఎదురుచూడకుండా కొత్త వేదికలను, పరిష్కారాలను సృష్టిస్తోందని, దేశ సాంకేతిక, ఫిన్‌టెక్ రంగ విస్తరణలో యువశక్తి స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కృత్రిమ మేధస్సును రెండు వైపులా పదునున్న కత్తిగా అభివర్ణించిన ఆర్థిక మంత్రి, ఇది మోసాలను వేగంగా గుర్తించడానికే కాకుండా, కొత్త తరహా సైబర్ నేరాలకు కూడా ఉపయోగపడే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల AI వినియోగంలో భద్రత, పారదర్శకత, నియంత్రణ సంస్థల పర్యవేక్షణ అత్యంత కీలకమని అన్నారు. సైబర్ భద్రత, వినియోగదారుల రక్షణను పెంచడంతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్టులను మరింత వేగవంతం చేయాలని సూచించారు.

NSD

**GOYAL- PREZ MICROSOFT**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ - మైక్రోసాఫ్ట్ ఇండియా అండ్ సౌత్ ఏషియా అధ్యక్షుడు పునీత్ చందోక్‌తో న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్‌ను AI రంగంలో విశ్వసనీయ అంతర్జాతీయ భాగస్వామిగా తీర్చిదిద్దేందుకు డేటా సెంటర్ల సామర్థ్యాన్ని పెంపొందించడం, 'ఇండియా AI మిషన్'ను ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు. గ్లోబల్ టెక్నాలజీ పెట్టుబడులకు భారతదేశం ప్రధాన గమ్యస్థానంగా ఎదుగుతోందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

NSD

**JITENDRA SINGH-CRITICAL MINERALS**

కీలక ఖనిజాలు భారతదేశ ఇంధన భద్రత, పారిశ్రామిక పోటీతత్వం - జాతీయ భద్రతకు అత్యంత కీలకమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన అడ్వాన్స్ డ్ మెటీరియల్స్, క్రిటికల్ మినరల్స్ అండ్ మెటల్స్ పై 3వ గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన ప్రసంగించారు. సాంకేతిక పరిజ్ఞానం, స్వచ్ఛమైన ఇంధనం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు, రక్షణ, అంతరిక్ష రంగాల అభివృద్ధికి ఈ ఖనిజాలే ప్రధానమైనవని పేర్కొన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణల ప్రారంభ దశ నుంచే పారిశ్రామిక వర్గాలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. పరిశోధన, పరిశ్రమలు, ప్రభుత్వం, సాంకేతిక రంగాల మధ్య సమన్వయం ఉంటేనే స్టార్టప్‌లు, యువ పారిశ్రామికవేత్తలు సుస్థిరమైన ప్రగతిని సాధించగలరని మంత్రి అన్నారు.

NSD

**BJP-CONGRESS BRICS**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి, BRICS కూటమిలో కీలక దేశంగా నిలిచిందని బిజెపి ఎంపీ రవిశంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ - బలహీనమైన ఐదు దేశాల జాబితాలో ఉండేదని, అప్పట్లో పెరిగిన ద్రవ్యోల్బణం, విధానపరమైన నిరోధకత, అవినీతి వల్ల అంతర్జాతీయంగా విశ్వసనీయత తగ్గిందని విమర్శించారు. గ్లోబల్ సవాళ్లు

ఎదురవుతున్నప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును నమోదు చేయడం పట్ల ఐఎంఎఫ్ ప్రశంసించిందని గుర్తు చేశారు.

NSD

**FUR. REV. HOCKEY**

జూనియర్ ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత జూనియర్ పురుషుల జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. చైనాలోని మోఖీలో జరిగిన తొలి సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత్ 3-1 తేడాతో మలేషియాను ఓడించింది. భారత కెప్టెన్ అన్మోల్ ఎక్కా రెండు గోల్స్ చేయగా, సుఖ్‌విందర్ ఒక గోల్ సాధించాడు. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో భారత్, దక్షిణ కొరియాతో తలపడుతుంది. రెండో సెమీ ఫైనల్‌లో దక్షిణ కొరియా 4-1 తేడాతో పాకిస్థాన్‌ను ఓడించి ఫైనల్‌కు చేరింది. కాగా, రేపు జరిగే జూనియర్ మహిళల సెమీ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు - దక్షిణ కొరియాతో తలపడుతుంది.

NSD

**DAY- IMD WEATHER**

ఛత్తీస్‌గఢ్, కోస్తాంధ్ర, ఒడిశా రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే రాబోయే రెండు రోజుల పాటు అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయ, జార్ఖండ్, కేరళ, మహే, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఉత్తరాఖండ్, విదర్భ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, గుజరాత్‌లలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరాఠ్వాడా, ఒడిశా, రాయలసీమ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, విదర్భ ప్రాంతాలలో ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఐఎండీ పేర్కొంది. అండమాన్ నికోబార్ దీవులు , బీహార్, ఈస్ట్ రాజస్థాన్, జార్ఖండ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ , సిక్కింలలో కూడా రాబోయే రెండు రోజులు ఇలాంటి వాతావరణమే ఉంటుందని తెలిపింది.

NSD

## REV. EVE PM BILATERALS-BRICS

Prime Minister Narendra Modi and Russian President Vladimir Putin reviewed the progress in bilateral cooperation in political, economic,

defence, energy, space, skill mobility and people-to- people domains today. During their bilateral talks in New Delhi, the two leaders also shared perspectives on key regional and global issues of mutual interest, including the conflicts in West Asia and the Black Sea region. Prime Minister Modi reiterated that dialogue and diplomacy is the way forward in resolving conflicts and India stood ready to assist in peace efforts.

The External Affairs Ministry said in a statement that Prime Minister Modi and President Putin welcomed Russia's International Industrial Exhibition "INNOPROM India". The Exhibition was held for the first time in India since 9th of this month till today and underscored its importance in further expanding trade and industrial ties. The two leaders also visited the INNOPROM India exhibition and interacted with the participants.

President Putin invited Prime Minister to visit Russia for the 24th India-Russia Annual Summit. Prime Minister accepted the invitation.

Mr Modi gifted Mr Putin a Russian translation of the Thirukkural, the ancient Tamil classic by poet-philosopher Thiruvalluvar, during their meeting.

**[S/B- PM- PUTIN BOOK - 19 SECS]**

President Putin arrived in the National Capital in the early hours today.

Prime Minister Modi will also hold talks with Iranian President Masoud Pezeshkian this evening. The meeting assumes significance in view of the prevailing situation in West Asia. Regional developments are expected to be among the key issues to be discussed by the two leaders.

**<><><>**

The stage is all set for the 18th BRICS Summit to be held at Bharat Mandapam in New Delhi tomorrow. During the Summit, Prime Minister Narendra Modi will play host to world leaders including Russian President Vladimir Putin, Chinese President Xi Jinping, South African President Cyril Ramaphosa, Egyptian President Abdel Fattah El-Sisi, Indonesian President Prabowo Subianto, Iran President Masoud Pezeshkian, and Crown Prince of Abu Dhabi Sheikh Khaled bin Mohamed bin Zayed al Nahyan.

The Summit will get underway tomorrow with a Closed Session for BRICS Member Countries on "Inclusive Global Governance and Strengthening Multilateralism". Leaders of BRICS Member Countries will witness the Bharat Innovates Exhibition at Bharat Mandapam. They will also undertake a joint tree plantation which will be followed by a Gala Dinner hosted by Prime Minister Modi. The Prime Minister will hold a series

of bilateral meetings with BRICS leaders on the sidelines of the Summit.

The Leaders' Session of BRICS Business Forum is underway at Bharat Mandapam in New Delhi. Heads of State of BRICS Member Countries including Prime Minister Narendra Modi, Russian President Vladimir Putin, Iranian President Masoud Pezeshkian and South African President Cyril Ramaphosa are attending the session. In his address, Union Minister of Commerce and Industry Piyush Goyal said that during India's Chairship, BRICS has been driven by a clear purpose, to achieve more balanced trade amongst member nations and to explore expansion of trade in services across the bloc.

**[S/B-PIYUSH - 29 SECS]**

Earlier today, addressing the Forum, External Affairs Minister Dr. S. Jaishankar said, BRICS brings together diverse but complementary economies and provides a platform to deepen cooperation and expand opportunities for member countries.

Russia's Minister of Economic Development Maksim Reshetnikov said BRICS countries represent a quarter of the global economy and constitute a powerful voice for a sustainable future. He said member countries are committed to taking concrete steps to foster resilient supply chains, accelerate the green and digital transition, and unlock the vast potential of their markets.

**BISHAL EP-I 11.09.2026**

**BJP-CONGRESS BRICS**

BJP today criticized the Congress saying that during their regime, the Indian economy was part of the 'Fragile Five' but today, under the leadership of Prime Minister Narendra Modi, it is among the world's top five economies and a bright spot in BRICS. Briefing the media in New Delhi, BJP MP Ravishankar Prasad hit out at Congress leaders for questioning what India will gain from BRICS. He highlighted the condition of the country and its position in BRICS when the Congress was in power. Mr Prasad said that during Congress' regime, global confidence in India was declining, inflation was rising, and there was policy paralysis, lack of policies, and a situation marked by fragility and corruption. The BJP spokesperson pointed out that IMF has praised India's 7.8 percent growth rate amid global challenges. He said that on the other hand, the reality of the Congress era is also before the country.

(BYTE- RAVISHANKAR PRASAD)

**<><>BHANU/SUPARNA/1643 HRS**

**BISHAL EP-II 11.09.2026**

**EU INDIA FTA**

The European Commission today formally submitted its proposal to the European Council to sign and conclude the Free Trade Agreement (FTA) with India, marking a major step towards implementing the ambitious pact, widely described as the “mother of all deals”. If authorised by the Council, the agreement will become the largest trade deal ever concluded by both the European Union and India.

India and the EU announced the conclusion of the FTA in January, marking a historic milestone in their economic relations and trade engagement with key global partners. In a press release, the European Commission said, the agreement, once adopted and brought into force, will improve market access, reduce tariffs, address unnecessary trade barriers and provide predictable rules for trade and investment between the EU and India.

The EU and India currently trade more than 180 billion euros worth of goods and services every year, supporting nearly 800,000 EU jobs. The agreement will eliminate or reduce tariffs on 96 per cent of EU goods exports to India, with the tariff cuts expected to save around 4 billion euros annually in duties on European products. Following approval by the European Council, the final text will require the European Parliament's approval before the agreement can be implemented.

**<><><>RR/PTI/1755 Hrs**

**BISHAL :: MADHVI EP-I 11.09.2026**
**MUMBAI SITHARAMAN**

Finance Minister Nirmala Sitharaman has said that India should pursue technological innovation at scale, but without compromising human responsibility, safety and public trust. Addressing the Global Fintech Festival 2026, the Finance Minister said India's young generation was not

waiting for opportunities but was creating platforms, enterprises and new solutions. She said India's demographic dividend was visible in the country's rapidly growing technology and fintech ecosystem.

Smt. Sitharaman also questioned those who view India's demographic dividend through a lens of perpetual pessimism. Referring to sceptics in a lighter vein, she said "naraz fufa jis" are never short of reasons to doubt India's moment and capabilities. Highlighting the challenges posed by emerging technologies, the Finance Minister described Artificial Intelligence as a double-edged sword. She said AI can help detect fraud faster, but can also enable perpetrators to automate larger and more sophisticated frauds.

Finance Minister stressed the need for greater institutional accountability in the development and deployment of Artificial Intelligence. She said speed and efficiency should not come at the cost of safety, transparency and human oversight. Regulators, boards and senior management, she said, must understand how AI is used, the decisions it influences and the risks involved.

She also called for stronger cybersecurity, data protection, consumer protection and cooperation between regulators and innovators. The Finance Minister said the success of India's fintech sector should be measured not only by transactions and valuations, but also by the trust it earns and the problems it solves.

Smt. Sitharaman also urged the Reserve Bank of India to further advance its wholesale and retail Central Bank Digital Currency pilots, citing the growing momentum in tokenisation and digital finance.

**JEEVAN BHAWASAR/ MUMBAI/ MAIL/1655 HRS**

**BISHAL EP I 11.9.26**

**GOYAL- PREZ MICROSOFT**

Commerce and Industry Minister Piyush Goyal today met with President of Microsoft India and South Asia, Puneet Chandok in New Delhi. In a social media post, Mr Goyal said that during the meeting discussions took place on expanding data centre capacity and advancing the India AI Mission to make India a trusted global partner in AI. The Minister said that India is emerging as a preferred destination for global tech investment.

**SHIVANG/1811 HRS**

**SWATI** **DP-I** **11/09/2026**

**DAY- IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange color warning for heavy to very heavy rainfall over Chhattisgarh, Coastal Andhra Pradesh and Odisha today. Heavy rainfall is also likely to prevail over Arunachal Pradesh, Assam, Meghalaya, Jharkhand, Kerala ,Mahe, Madhya Pradesh, Telangana, Uttarakhand, Vidarbha , West Bengal, Sikkim and Gujarat for next two days. The Weather Department has forecast thunderstorms accompanied with lightning and gusty winds over Marathwada, Odisha, Rayalaseema, Tamil Nadu Puducherry and Karaikal and Vidarbha. According to IMD, Andaman and Nicobar Islands, Bihar, East Rajasthan, Jharkhand, Telangana, West Bengal and Sikkim are also expected to witness similar weather conditions during the next two days. Meanwhile Delhi is expected to have a cloudy sky with a spell of very light to light rain for next 2-3 days.

<><><>**NISHA/AKSHIT/1336**

**BISHAL** **EP-II** **11.09.2026**

**FUR. REV. HOCKEY**

In the Junior Asia Cup Hockey, Indian Junior Men's Team defeated Malaysia 3-1 in the first semi-final today to book a place in the final at Moqi in China. Indian Skipper Anmol Ekka scored two goals while Sukhvinder scored one goal. Five-time champions India had entered the last four in dominant fashion, defeating Chinese Taipei 15-nil in their final Pool A match. **India will face South Korea in the final on Sunday. South Korea defeated Pakistan 4-1 this evening to reach the final.**

Indian junior women's team will face South Korea in the semi-final tomorrow.

<><><>**PARAS/NET/1818 HRS**